పనిచేయని ట్రాఫిక్ సిగ్నళ్లు

- వాహనదారులకు ఇబ్బందులు
- పట్టించుకోని అధికార యంత్రాంగం


కొత్త బస్టాండ్ సమీపంలో..


అంబేడ్కర్ చౌరస్తా వద్ద పని చేయని ట్రాఫిక్ సిగ్నల్

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతోంది. రోడ్డుపై వాహనం నడపాలంటే ప్రజలు జంకుతున్నారు. ఏవైపు నుంచి ఏ వాహనం ఢీకొడుతుందోనని భయపడుతున్నారు. ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్లే అవసరం లేకుండా ఆర్మూర్ పట్టణంలోనే కావాల్సిన వస్తువులన్నీ దొరుకుతున్నాయి. ప్రధానంగా ఆర్మూర్ పట్టణంలోని కొత్తబస్టాండ్, అంబేడ్కర్ చౌరస్తా, హౌసింగ్‌బోర్డు వెళ్లే చౌరస్తా, మామిడిపల్లి, పెర్కిట్ చౌరస్తా వద్ద నిత్యం రద్దీగా ఉంటుంది. దీంతో ట్రాఫిక్ సమస్యను తీర్చేందుకు సిగ్నళ్లను ఏర్పాటు చేశారు. ఆర్మూర్ మున్సిపల్ నిధులు సుమారు రూ.12లక్షలతో అంబేడ్కర్ చౌరస్తా, కొత్తబస్టాండ్, హౌసింగ్‌బోర్డు చౌరస్తా, మామిడిపల్లి చౌరస్తా వద్ద ట్రాఫిక్ సిగ్నళ్లను ఏర్పాటు చేశారు. కానీ సిగ్నళ్లు మాత్రం కొన్నిరోజులకే పని చేయడం మానేశాయి. మామిడిపల్లి చౌరస్తా వద్ద మాత్రమే సిగ్నల్ పనిచేస్తుంది. మిగితా మూడు చోట్ల పనిచేయుడం లేదు. దీంతో ప్రధాన చౌరస్తా వద్ద ఉదయం, సాయంత్రం తీవ్రంగా ట్రాఫిక్ జాం అవుతోంది. సిగ్నళ్లు పని చేయని చోట ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రిస్తే బాగుటుందని పుర ప్రజలు కోరుతున్నారు. అలాగే ఆర్మూర్ పట్టణంలో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

తీవ్రమవుతోన్న ట్రాఫిక్ సమస్య



ఆర్మూర్ పట్టణంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు తీవ్రమవుతుంది. ఏ వైపు నుంచి ఎవరు ఢీకొడతారో తెలియడం లేదు. అత్యవసర సమయాల్లో గమ్యస్థానాలకు చేరుకోలేకపోతున్నాం. అధికారులు చర్య లు చేపట్టి ట్రాఫిక్‌ను నియంత్రించాలి. – రాజు, ఆర్మూర్

మరమ్మతులు చేయించాలి



స్నిగళ్లు ఎప్పుడు పనిచేస్తున్నాయో తెలియక వాహనదారులు అయోమయంలో పడుతున్నారు. పనిచేయని ట్రాఫిక్ సిగ్నళ్లకు మరమ్మతులు చేసి అందుబాటులోకి తేవాలి. అప్పటి వరకు పోలీసులు దగ్గరుండి ట్రాఫిక్‌ను పర్యవేక్షించాలి. – శ్రీధర్, ఆర్మూర్

ఎంపీ అర్వింద్‌పై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి


మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

పెర్కిట్(ఆర్మూర్): ఎమ్మెల్సీ జీవన్ రెడ్డితో పాటు ఆయన అనుచరులు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్ హితవు పలికారు. మామిడిపల్లి బీజేపీ కార్యాలయంలో మంగళవాం ఆయన మాట్లాడారు. ఎంపీ అర్వింద్ చలువ కళ్లద్దాలు ధరించడాన్ని అహంకారంగా చిత్రీకరిస్తూ ప్రచారం చేయడం వారి అజ్ఞానాన్ని తెలియజేస్తుందన్నారు. ఎంపీ అర్వింద్‌కు ప్రజలలో పెరుగుతున్న అభిమానాన్ని జీర్ణించుకోలేకే దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. నాయకులు పులి యుగంధర్, పల్లె శ్రీనివాస్, ఖాందేశ్ ప్రశాంత్, మిర్యాల్‌కర్ కిరణ్, కలిగోట్ ప్రశాంత్, కొత్ర గంగాధర్, ఉదయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభం


యజ్ఞం నిర్వహిస్తున్న పండితులు


వేణుగోపాల స్వామి ఆలయంలో..

రెంజల్(బోధన్): బాగేపల్లి గ్రామం రామ నామస్మరణతో పులకరించింది. భక్తి శ్రద్ధలతో గ్రామస్తులు విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాన్ని వైభవంగా ప్రారంభించారు. గ్రామస్తులు, దాతల సహకారంతో గ్రామంలో అభీష్ట సీతారామచంద్ర స్వామి, హన్మాన్ ఆలయాలను నిర్మించి మంగళవారం నుంచి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలను ప్రారంభించారు. ఆలయ ఆవరణలో పండితులు ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడు రోజుల పాటు పలు కార్యక్రమాలను చేపడుతున్నారు. ఆలయ కమిటీ చైర్మెన్ సాయాగౌడ్, మాజీ సర్పంచ్‌లు పాముల సాయిలు, సురేందర్‌గౌడ్, దాత సాయిబాబాగౌడ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వేణుగోపాల స్వామి ఆలయంలో ఉత్సవాలు

మాక్లూర్: ముల్లంగి(బి), బొంకన్‌పల్లి శివారులో ఉన్న వేణుగోపాల స్వామి ఆలయంలో మంగళవారం ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివారు గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

ఎడపలి(బోధన్): జానకంపేట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి కొనసాగుతున్నాయి. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.


జానకంపేట లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో..

ప్రజ్ఞశ్రీ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను సత్కరిస్తున్న నిర్వాహకులు

బోధన్: శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ నిర్వహించిన రాష్ట్ర స్థాయి మ్యాథ్స్ ఒలంపియాడ్ పరీక్షలో సాలూర మండల కేంద్రానికి చెందిన ప్రజ్ఞశ్రీ హైస్కూల్ పలువురు విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటారు. రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. 9వ తరగతి విద్యార్థి డి.చరణ్ తేజ రాష్ట్ర 4వ ర్యాంకు, 2వ తరగతి విద్యార్థిని మహీవిశి 2వ ర్యాంకు, 5వ తరగతి విద్యార్థిని డి. రిత్వికా 6వ ర్యాంకు సాధించారు. సోమవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులను మాజీ ఐఏఎస్ అధికారి జయప్రకాష్ నారాయణ్, నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. 10వ తరగతి విద్యార్థి కృష్ణ ప్రసాద్, 8వ తరగతి విద్యార్థినులు సాక్షి, సంధ్యారాణి జిల్లా స్థాయి కన్సోలేషన్ అవార్డులు సాధించగా, తెలంగాణ, ఏపీ రాష్ట్రాల వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ జీవన్‌లాల్ విద్యార్థులను సత్కరించారు.

కే సాట్‌లో నలంద విద్యార్థులు..

పెర్కిట్(ఆర్మూర్): మామిడిపల్లి నలంద హైస్కూల్ విద్యార్థులు కలాం సైంటిఫిక్ ఆప్టిట్యూడ్ టెస్టు(కే సాట్) లెవల్–1లో అద్భుత ప్రతిభ కనబరిచి లెవెల్–2కు ఎంపికైనట్లు పాఠశాల యాజమానులు లక్కారం ప్రసాద్, లక్కారం సాగర్‌లు మంగళవారం తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన ఈ–అభ్యాస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 2న నిర్వహించిన లెవెల్–1 పరీక్షలో పాఠశాలకు చెందిన 3వ తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా 1, 2, 3, 4, 5 ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ఆదివారం నిర్వహించనున్న లెవెల్–2 పరీక్షకు అర్హత సాధించినట్లు తెలిపారు. విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

కుల గణనపై తీర్మానం హర్షణీయం

కుల గణనపై అసెంబ్లీలో తీర్మానం చేయటాన్ని హర్షిస్తూ మంగళవారం కాంగ్రెస్ నాయకులు జిల్లా వ్యాప్తంగా సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. – సాక్షి నెట్‌వర్క్


ఆర్మూర్ పట్టణంలో పాలాభిషేకం


రుద్రూర్‌లో..


నవీపేటలో..


మాక్లూర్‌లో..

మొరం తవ్వకాలు నిలిపేయాలి

రుద్రూర్: రాయకూర్ గుట్ట ప్రాంతంలో కొనసాగుతున్న మొరం తవ్వకాలను వెంటనే నిలిపేయాలని స్థానికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం రుద్రూర్ తహసీల్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నజీర్‌కు వినతిపత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విచ్చల విడిగా మొరం తవ్వకాల వల్ల దర్గా పరిసరాలు దెబ్బ తింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో నిఘా ఉంచి మొరం తవ్వకాలను నియంత్రించాలని కోరారు. అహ్మద్, సాజీద్, షకీల్, లతీఫ్, ఖయ్యూమ్, రఫీక్ తదితరులు ఉన్నారు.

మావందికుర్దులో స్వచ్ఛభారత్



బోధన్‌రూరల్(బోధన్): వేసవికాలం ఎన్ఎస్ఎస్ క్యాంప్‌లో భాగంగా మావందికుర్దు గ్రామంలో ఉషోదయ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ బృందం వలంటీర్లు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం రెండో రోజు వలంటీర్లు (విద్యార్థులు) గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన రహదారుల వెంబడి పిచ్చి మొక్కలు తొలగించి, చెత్తచెదారాన్ని శుభ్రం చేశారు. పరిశుభ్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ శ్రీకాంత్, జీపీ కార్యదర్శి సుధాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమాచారం..

■ నేడు అధికారికంగా సేవాలాల్ జయంతి

బోధన్: గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని అధికారికంగా బుధవారం పట్టణ కేంద్రంలోని అప్నా ఫంక్షన్ హాల్‌లో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నారు. బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు.

■ 23న ఉపన్యాస పోటీలు

మాక్లూర్: ఈ నెల 28న జరుగబోయే జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందస్తుగా ఈ నెల 23న మండల స్థాయి ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నట్లు జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు కె నర్సిములు మంగళవారం తెలిపారు. ఈ పోటీలు మాణిక్‌భండార్ ప్రభుత్వ పాఠశాలలో జరుగుతాయని చెప్పారు. నాకు నచ్చిన సైంటిస్ట్, జీవపరిణామ క్రమం, శాస్త్రీయ ఆలోచన– విద్యార్థుల పాత్ర, మానవ పరిణామం అనే అంశాలలో ఏదో ఒక అంశంపై పోటీల్లో పాల్గొనే వారు ఉపన్యాసం చేయాలన్నారు.

■ 29న విద్యారణ్య భారతి స్వామి రాక

బోధన్‌టౌన్(బోధన్): గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన హనుమాన్ ఆలయ ప్రారంభోత్సవంతో పాటు విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమానికి ఈ నెల 29న జగద్గురు శంకరాచార్య హంపి పీఠాధిపతి విద్యారణ్య భారతి హాజరు కానున్నారని గ్రామ కమిటీ అధ్యక్షుడు బాగయ్య యాదవ్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని చావిడి వద్ద సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. 3 రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించనున్నామని తెలిపారు.

22న సెపక్ తక్రా జిల్లా జట్ల ఎంపికలు

నిజామాబాద్‌నాగారం: జిల్లాకేంద్రంలో ఈనెల 22న జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా బాలబాలికల జూనియర్, సబ్ జూనియర్ జట్ల ఎంపికలు ఉంటాయని జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కేశవేణు, గాధరి సంజీవ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికయినా క్రీడాకారులు ఈ నెల 24, 25 తేదీల్లో నల్గొండలో జరిగే రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో పాల్గొంటారన్నారు. సబ్ జూనియర్‌కు 1–1–2009 తరువాత జన్మించిన వారు, జూనియర్‌కు 1–1–2004 తరువాత జన్మించిన వారు అర్హులన్నారు. ఈ ఎంపికలు ప్రెసిడెన్సీ పాఠశాల మోపాల్‌లో ఉంటాయన్నారు. మరిన్ని వివరాల కోసం 8985870006ను సంప్రదించాలన్నారు.

'ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం'

ఖలీల్‌వాడి: పర్యావరణ పరిరక్షణకు, ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల తెలిపారు. జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టులో మంగళవారం జిల్లా జడ్జితోపాటు బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది బాస రాజేశ్వర్ వారి తల్లిదండ్రులు బాస పోశెట్టి లక్ష్మీబాయిల స్మారకార్థం కాటన్ క్లాత్‌తో రూపొందించిన హ్యాండ్ బ్యాగులను ఆవిష్కరించారు. అనంతరం జడ్జి మాట్లాడుతూ.. ప్రతి పౌరుడు క్లాత్‌తో తయారు చేసిన బ్యాగులను ;పంపిణీ చేసి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు.

పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయాలి

- బోధన్ ఆర్డీవో రాజాగౌడ్


మాట్లాడుతున్న ఆర్డీవో రాజాగౌడ్

బోధన్: ఐదేళ్ల లోపు వయస్సున్న పిల్లలందరికి తప్పని సరిగా పోలియో చుక్కల మందు వేయాలని బోధన్ ఆర్డీవో రాజాగౌడ్ సూచించారు. వచ్చే నెల మార్చి 3న జరిగే పల్స్‌పోలీయో కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని పేర్కొన్నారు.మంగళవారం పట్టణ కేంద్రంలోని ఆర్డీవో ఆఫీసులో నిర్వహించిన డివిజన్ పల్స్ పోలియో టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యుల సమావేశంలో మాట్లాడారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో విద్య మాట్లాడుతూ.. డివిజన్‌లో 0 నుంచి 5 ఏళ్ల లోపు వయస్సు పిల్లలు 36 వేల మంది ఉన్నట్లు తెలిపారు. డివిజన్‌లో ఏర్పాటు చేయనున్న 15 ట్రాన్సిట్ పాయింట్ల వద్ద పోలియో చుక్కలు వేస్తామన్నారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సాలూర పీహెచ్‌సీ సందర్శన

సాలూర పీహెచ్‌సీని డిప్యూటీ డీఎంహెచ్‌వో విద్య సందర్శించారు. వైద్య సేవల తీరును పరిశీలించారు. ఆస్పత్రి సిబ్బందితో మాట్లాడి పల్స్ పోలియో అమలుకు దిశానిర్దేశం చేశారు.

ఆర్డీవోను కలిసిన ఎంపీడీవో


పుష్పగుచ్ఛం అందిస్తున్న బోధన్ ఎంపీడీవో

బోధన్: కొత్తగా బాధ్యతలు స్వీకరించిన బోధన్ ఎంపీడీవో వెంకటేష్ జాదవ్ మంగళవారం పట్టణ కేంద్రంలో ఆర్డీవో రాజాగౌడ్‌ను కలిశారు. పుష్పగుచ్ఛం అందించి పరిచయం చేసుకున్నారు.

సమన్వయంతో పనిచేస్తేనే ఫలితాలు

- ఐసీడీఎస్ పీడీ రసూల్‌బీ


పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న అధికారులు

రెంజల్(బోధన్): క్షేత్రస్థాయిలో ఫలితాలు సాధించేందుకు ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ రసూల్‌బీ సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతీ మండలంలో సమావేశాలను ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. మంగళవారం రెంజల్ ఎంపీడీవో కార్యాలయంలో మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ఐకేపీ, అంగన్‌వాడీ, వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించి ఒక రోజు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా రసూల్‌బీ మాట్లాడుతూ.. బేటి బచావో..బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా తల్లీబిడ్డల సంక్షేమానికి తీసుకోవాల్సిన చర్యలతో పాటు ఆడపిల్లను పుట్టనిద్దాం, బతకనిద్దాం ఎదగనిద్దాం, చదవనిద్దాం అనే నినాదంతో కార్యక్రమాల ప్రణాళికను రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాలను అరికట్టడంతో పాటు మహిళలు ఎదుర్కొంటున్నట్లు సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేపడతామన్నారు. నిత్యం క్షేత్రస్థాయిలో పని చేయడం వల్ల ఎక్కడ సమస్య వచ్చినా వెంటనే గుర్తించే ఆస్కారం ఉంటుందని తెలిపారు. ఆడ పిల్లల నిష్పత్తిని పెంచేందుకు తమ శాఖ ద్వారా ప్రయత్నాలు చేస్తామన్నారు. పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, ఎంఈవో గణేశ్ నాయక్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఎంపీవో గౌస్, జిల్లా కో–ఆర్డినేటర్ స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదు ప్రక్రియ పరిశీలన


పంటలను చిత్రీకరిస్తున్న అధికారి హుస్సేన్

నందిపేట్ (ఆర్మూర్): మల్లారం గ్రామంలో జరుగుతున్న పంటల నమోదు కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి(డీఏవో) హుస్సేన్ పరిశీలించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయికి వెళ్లి పదిహేను సర్వే నెంబర్లలో పంటల సాగు వివరాలను సేకరించి యాప్‌లో నమోదు చేశారు. మండల వ్యవసాయ అధికారి జ్యోతిష్ణ భవాని, విస్తరణ అధికారులు ఉన్నారు

గోదాముల తనిఖీ

నవీపేట: నవీపేటతో పాటు పోతంగల్, నాళేశ్వర్ గ్రామాలలోని గోదాములను డీఏవో హుస్సేన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోదాములలో నిల్వ ఉన్న స్టాక్ వివరాలను పరిశీలించారు. పీఎం కిసాన్ పథకానికి సంబంధించి ఈ–కేవైసీ చేసుకోని రైతులకు అవగాహన కల్పించాలని ఏవో, ఏఈవోలకు సూచించారు. ఆయన వెంట బినోల సొసైటీ చైర్మన్ మగ్గారి హన్మాండ్లు, కిసాన్ ఎఫ్‌పీవో పృథ్వీరాజ్ తదితరులున్నారు.

మృతదేహాన్ని త్వరగా రప్పించాలి


వివరాలు అందజేస్తున్న కుటుంబ సభ్యులు

పెర్కిట్(ఆర్మూర్): సౌదీ అరేబియా దేశంలో 20 రోజుల క్రితం మృతి చెందిన సదాశివ్‌నగర్‌కు చెందిన పోలబోయిన నారాయణ(66) మృతదేహాన్ని భారత దేశానికి త్వరగా రప్పించేందుకు కృషి చేయాలని కుటుంబ సభ్యులు మంగళవారం ఆర్మూర్‌లో ప్రవాస భారతీయుల హక్కులు, సంక్షేమ వేదిక అధ్యక్షుడు కోటపాటి నర్సింహ నాయుడుని కోరారు. కామారెడ్డి జిల్లా సదాశివ్‌నగర్‌కు చెందిన నారాయణ ఆరు సంవత్సరాల క్రితం బతుకుదెరువు కోసం సౌదీ వెళ్లాడు. రెండేళ్లుగా యజమాని జీతం ఇవ్వకుండా హింస పెడుతుండడంతో మనస్తాపానికి గురై గుండెపోటుతో మృతి చెందాడు. మృతుని కుమారుడు శ్రీనివాస్ ఆర్మూర్‌లో కోటపాటి నర్సింహ నాయుడుని కలిసి వివరాలు తెలియజేశారు. కాగా నర్సింహ నాయుడు సౌదీలో భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు వినతి పత్రం పంపారు. వేతనంతో పాటు నారాయణ మృతదేహాన్ని త్వరగా ఇండియాకు పంపించాలని అధికారులను కోరారు.

పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి


సన్మానిస్తున్న తాజా మాజీ సర్పంచ్

రుద్రూర్: ఇంటి పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించి నిర్దేశిత సమయంలో లక్ష్యాన్ని సాధించాలని ఎంపీడీవో సురేష్ బాబు ఆదేశించారు. సిద్దాపూర్ జీపీ కార్యాలయాన్ని మంగళవారం ఆయన సందర్శించి జీపీ రికార్డులను పరిశీలించారు. జీపీ ఆదాయ వ్యయాలు తెలుసుకున్నారు. నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించి తొలిసారిగా గ్రామానికి వచ్చిన సురేష్ బాబును తాజా మాజీ సర్పంచ్ లక్ష్మణ్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఉపాధి హామీ ఏపీవో మనోహర్, జీపీ కార్యదర్శి ఎస్కే గౌస్ తదితరులున్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్–1 –	రాజధాని ఫైల్స్ (తెలుగు) – 01.00 మేడమ్ వెబ్(ఇంగ్లీష్)– 4.20, 7.00, 9.40
స్క్రీన్–2 –	ఈగల్ (తెలుగు) – 11.30, 03.00, 6.30, 9.50
స్క్రీన్–3 –	ఊరు పేరు భైరవ కోన(తెలుగు) – 1.00, 4.00, 07.00, 10.00
స్క్రీన్–4 –	మేడమ్ వెబ్(ఇంగ్లీష్)– 12.15 హనుమాన్ (తెలుగు) – 3.30, 6.50 ఓయ్(తెలుగు) – 10.10

క్లుప్తంగా

ఎల్‌వోసీ మంజూరు

వేల్పూర్: పచ్చలనడ్కుడ గ్రామానికి చెందిన పి.వినోద్ అనారోగ్యంతో బాధపడుతూ హైదారాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్సకు ఎక్కువ మొత్తంలో ఖర్చు అవుతుండడంతో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సునీల్‌రెడ్డిని సంప్రదించగా, ఆయన సీఎం సహాయ నిధి నుంచి రూ.2.50 లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్‌వోసీ) మంజూరు చేయించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

బ్యాగుల పంపిణీ



రెంజల్(బోధన్): రెంజల్‌లోని ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు మంగళవారం స్థానిక బీజేపీ నాయకులు బ్యాగులను పంపిణీ చేశారు. ఓఎన్‌జీసీ ఆధ్వర్యంలో సరఫరా చేసిన బ్యాగులను అందించారు. నాయకులు పోచయ్య, రాజు, శ్రీనివాస్, రవి, అనీల్, రాకేశ్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ డీఈగా సుదర్శన్ రెడ్డి



బోధన్‌టౌన్(బోధన్): బోధన్ మున్సిపల్ డీఈగా సుదర్శన్ రెడ్డి బాధ్యతలు చేపట్టనున్నారు. గతంలో మున్సిపల్ డీఈగా విధులు నిర్వహించిన డీఈ లింగంపల్లి శివానందం బదిలీపై కామారెడ్డి మున్సిపాలిటీకి వెళ్లారు. నిజామాబాద్ కార్పొరేషన్‌లో డీఈగా విధులు నిర్వహించిన సుదర్శన్ రెడ్డి, బోధన్ బల్దియాకు బదిలీ అయ్యారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



నవీపేట: వచ్చే నెల 3 నుంచి ఖమ్మంలో జరిగే సీపీఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐఎంఎల్ డివిజన్ కార్యదర్శి రాజేశ్వర్ పిలుపునిచ్చారు. మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్లను మంగళవారం నవీపేటలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రైతులు, కార్మికులకు వ్యతిరేకంగా పరిపాలన సాగిస్తుందని ఆరోపించారు. నాయకులు నజీర్, ఒడ్డెన్న, గోపాల్, గంగాధర్, రవి తదితరులు పాల్గొన్నారు.

జీపీ రికార్డులు సక్రమంగా నిర్వహించాలి



రుద్రూర్: గ్రామ పంచాయతీ రికార్డులు సక్రమంగా నిర్వహించాలని బోధన్ డీఎల్‌పీవో సాయిబాబా ఆదేశించారు. పోతంగల్ మండలం జల్లాపల్లి, జల్లాపల్లి ఫారంలో మంగళవారం ఆయన పర్యటించారు. గ్రామ పంచాయతీలో రికార్డులు పరిశీలించారు. ప్రతి రికార్డును అప్‌డేట్ చేయాలని, ఇంటి పన్నుల వసూళ్లలో వేగం పెంచాలని సూచించారు. కంపోస్ట్ షెడ్లు పరిశీలించి తయారీపై సూచనలు చేశారు. మండల పంచాయతీ అధికారి మారుతి, కార్యదర్శులు శ్రీవాణి, రాజేశ్వరి ఉన్నారు.

పన్ను వసూళ్లపై శ్రద్ధ పెట్టాలి

బోధన్‌రూరల్(బోధన్): గ్రామాల్లో పన్ను వసూళ్లపై ప్రత్యేక అధికారులు, జీపీ కార్యదర్శులు శ్రద్ధ పెట్టాలని బోధన్ డీఎల్‌పీవో సాయిబాబా అన్నారు. మంగళవారం బోధన్ ఎంపీడీవో కార్యాలయంలో ఎడపల్లి, రెంజల్, బోధన్ జీపీ కార్యదర్శులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ప్రభుత్వ పథకాల అమలు, ప్రత్యేక అధికారులు పాలన, సంక్షేమ పథకాల అమలు, రికార్డుల నిర్వహణ వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఎంపీడీవో వెంకటేష్ జాదవ్, ఎంపీవోలు గౌసుద్దీన్, సుభాష్ చంద్రబోస్, మధుకర్, జీపీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత



బోధన్: సాలూర మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సభ్యుడు కూనింటి తుకారాం గత ఏడాది నవంబర్‌లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడికి పార్టీ సభ్యత్వం ఉండటంతో రూ.2 లక్షల బీమా డబ్బులు మంజూరయ్యాయి. మంగళవారం మండల కేంద్రంలోని జీపీ కార్యాలయం ఆవరణలో మృతుడి సతీమణి సావిత్రికి బీమా చెక్కును రైతుబంధు సమన్వయ సమితి మండల మాజీ అధ్యక్షుడు బుద్దె రాజేశ్వర్ అందించారు.